అనుమతి పేరిట అక్రమాలు!

- అభివృద్ధి పనుల కోసం ఇసుక రవాణాకు అనుమతి
- లెక్కకు మించి అక్రమంగా తరలింపు
- ఫిర్యాదు చేసినా చోద్యం చూస్తున్న అధికారులు

రామన్నపేట : మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. అక్రమార్కులు అనుమతుల పేరిట అక్రమదందా కొనసాగుతుంది. బి.తుర్కపల్లి కేంద్రంగా ఇసుక దందా నడుస్తోంది. రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం, శోభనాద్రిపురం, లక్ష్మాపురం, పల్లివాడ, బాచుప్పల, బి.తుర్కపల్లి గ్రామాల పరిధిలో మూసీనది ప్రవహిస్తుంది. ఆయా గ్రామాల్లో మూసీ నుంచి ఇసుకను ఎత్తడానికి అనువైన ప్రదేశాలు ఉన్నాయి. కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి పనుల కోసమని అనుమతి పొందుతున్నారు. కానీ, రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చిన ట్రిప్పులకు మించి అదనంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ట్రిప్పుకు రూ.3 వేలు, గృహాలు, ఇతర నిర్మాణ పనులకు రూ.3,500లకు విక్రయిస్తున్నారు.

రాత్రివేళ లారీల్లో తరలింపు

మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇసుక అక్రమ వ్యాపారం మూడు పువ్వులు–ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. ఏకంగా రాత్రివేళల్లో ఇసుకను లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. బి.తుర్కపల్లి పరిసర గ్రామాల్లోని ట్రాక్టర్ యజమానులు పగలు మూసీనది నుండి ఇసుకను ట్రాక్టర్‌లలో రహస్య ప్రదేశానికి తరలించి నిల్వ చేస్తున్నారు. డంప్‌చేసిన ఇసుకను రాత్రి వేళల్లో లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజుకు మూడు నాలుగు లారీల ఇసుక తరలుతున్నట్లు తెలుస్తుంది.



బి.తుర్కపల్లి శివారులో డంపుచేసిన ఇసుక

అధికారుల ఉదాసీనత

ఇసుక అక్రమ రవాణా విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు పాటించడం లేదు. పర్మిషన్ ఇచ్చేటప్పుడు ట్రాక్టర్లకు సంబంధించిన ధృవపత్రాలు చూడడం లేదు. కమర్షియల్ ట్రాక్టర్లకే అనుమతి ఇవ్వాలి. కానీ మండలంలో ఇసుకను తరలించే వాటిలో అగ్రికల్చర్ ట్రాక్టర్లే అధికంగా ఉన్నాయి. ఇవేవి చూడకుండా అధికారులు అనుమతులు ఇస్తున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రభుత్వ నిర్మాణాలకు కాకుండా ఇతరలకు అధిక ధరకు ఇసుక విక్రయిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుబడితే అధికారులు నామమాత్రంగా జరిమానా విధిస్తున్నారు. రెండుసార్లకు మించి పట్టుబడితే సీజ్ చేయడం, మైనింగ్‌వారికి అప్పగించడం లేదా ఆర్టీఓకు రాయాలి. కానీ, అటువంటి చర్యలు తీసుకోవడం లేదు.



ఇసుక అక్రమ రవాణా ఆపాలని అధికారులకు వినతిపత్రం ఇస్తున్న గ్రామపెద్దలు(ఫైల్)

అధికారులు పట్టించుకోవడం లేదు



మూసీ నుండి ఇసుక తరలింపును ఆపాలని మా గ్రామస్థులంతా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడలేదు. యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికే కరువు పరిస్థితులు నెలకొన్నాయి. రాబోయే రోజుల్లో భూగర్భజలాలు అడుగంటి ఇంకా ఇబ్బందికర పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉన్నది. ఇప్పటికైనా అధికారులు ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి.

–చల్లా వెంకటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చొల్లేరు, మర్రిగూడెం, చిన్నకందుకూరు, బాహుపేట, పెద్ద కందుకూరు, తాళ్లగూడెం, మాసాయిపేట, చిన్న గౌరాయపల్లి, కాచారం, సాధువెల్లి, కమటం గూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు నమిలె రాజ్యలక్ష్మీ రాంచందర్, గడ్డం యాదయ్య, అధ్యక్షులు చేపూరి సత్తిరెడ్డి, చిన్నం శ్రీశైలం, కుండె సిద్దులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

రామన్నపేట : పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రూ. 75లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పల్లివాడలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్ ఎంపీటీసీలు ఏనుగు పుష్పావెంకట్‌రెడ్డి, మడూరి జ్యోతీరామచంద్రారావు, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గోగు పద్మాసత్తయ్య, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, పీఆర్‌ఎఈ బి.గాలయ్య, మండలకాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి, మాజీ నార్మాక్స్ చైర్మన్ గంగుల క్రిష్టారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల క్రిష్ణగౌడ్, పున్న రమేష్, రచ్చ రమేష్, కూనూరు సాయి, శంబాల వెంకటేశం, చిల్లర కైలాసం, గంపల రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, ఆవుల నర్సింహ, హరిప్రసాద్, నవీన్, శేఖర్‌రెడ్డి, లింగయ్య, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

గొలుసుకట్టు చెరువులకు పూర్వవైభవం తీసుకొస్తా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : గొలుసుకట్టు చెరువులకు పూర్వవైభవం తీసుకొస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం, చౌటుప్పల్, తంగడపల్లి గ్రామాలలోని ఊరచెరువులను నీటిపారుదలశాఖ అధికారులు, బెంగళూరుకు చెందిన లేక్‌మెన్ ఆఫ్ బెంగళూరు సిటీగా పేరుగాంచిన ఆనంద్ మల్లిగం సుందరీకరణ నిపుణుడి బృందంతో కలిసి ఆదివారం సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరీకరణతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడంతోపాటు సాగు జలాలను సైతం పెంపొందించుకోవచ్చన్నారు. చౌటుప్పల్ మండలంలో ఉన్న 58చెరువులు, కుంటల్లోకి వర్షం నీటిని ఏవిధంగా మళ్లించాలో ఇరిగేషన్ శాఖ అధికారుల ద్వారా డీపీఆర్ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ కృష్ణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్ బాబు, మాజీ సర్పంచ్ పబ్బు రాజు, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల రమేష్, దాచేపల్లి ప్రకాష్, సందగళ్ల సతీష్, కాసోజు గోవర్ధన్‌చారి, పోలోజు శ్రీనివాస్‌చారి, సాయిలు, సత్తయ్య, కాంశెట్టి భాస్కర్, గుర్రం వెంకటేశం పాల్గొన్నారు.



చౌటుప్పల్ : ఊర చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ ఆటవీ ప్రాంతంలోని మేళచెర్వును ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు. చెరువు అభివృద్ధిపై చర్చించారు. ప్రాచీన శివాలయంలో పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య, కమిటీ సభ్యులు కలిసి ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, లింగస్వామి, మందుగుల భాలకృష్ణ, కొన్‌రెడ్డి నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మోత్కూరు అంగడీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోత్కూరు అంగడీని వ్యాపారులు, ప్రజలు ఆదరించి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. అంగడి ప్రారంభించామని తెలిపేందుకు అయ్యే ప్రచార ఖర్చులకు స్వంత నిధుల నుంచి రూ.1 లక్ష కేటాయిస్తానని హామీ ఇచ్చారు. బునాదిగాని కాల్వ పూర్తి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. తిరుమలగిరిలో జూనియర్ కళాశాల, మోత్కూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మినర్సింహ్మారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు దబ్బెటి విజయ, కారుపోతుల శిరీష, పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, మలిపెద్ది రజిత, కోఆప్షన్ మెంబర్లు పోలినేని ఆనందమ్మ, గనగాని నరసింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, చంద్రయ్య, కూరపాటి రాములు, పురుగుల నరసింహ, నాగార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సహజ వనరులను కాపాడుకుందాం : ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : మండలంలోని సహజ వనరులను కాపాడుకుందామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మారం గ్రామ శివారులోని బిక్కేరు వాగులో నిర్మిస్తున్న చెక్‌డ్యామ్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బిక్కేరు వాగులో ఇసుక రవాణా విచ్చలవిడిగా చేయడంతో భూగర్భజలాలు అడుగుటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బిక్కేరు వాగులో ఇసుక రవాణా అడ్డుకోవడంతో భూగర్భజలాలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎర్ర జాన్సన్

ఆలేరురూరల్ : బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని గుండ్లగుడెం గ్రామానికి చెందిన ఎర్ర జాన్సన్ నియమిస్తూ ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభలో నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘం అధ్యక్షుడిగా ధ్యానబోయిన వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా గాదే మల్లేశం, కార్యదర్శిగా ద్యానబోయిన నర్సింహులను ఎన్నికయ్యారు. నూతనం ఎన్నికైన కమిటీ సభ్యులకు మత్స్యాశాఖ ప్రతినిధి శోభారాణి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యుడు మల్లేశ్, శ్రీనివాస్, ఉప్పలయ్య, యాకూబ్, జయరాములు, రమేశ్, క్రిష్ణ, ఎల్లయ్య, సత్తయ్య, నర్సింహులు, మల్లేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



మోటకొండూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



మోటకొండూర్ : వర్తూర్‌లో..

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982–83 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 2004–05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అదేవిధంగా 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల వర్టూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయు లు యాదిరెడ్డి, జయమోహనాచార్యులు, శ్రీనివాసాచార్యులు, బాలగంగాధర్‌రెడ్డి, వెంకటేశం, స్టాలిన్, పూర్వవిద్యార్థులు భూమండ్ల మహేష్, లోడె చంద్రశేఖర్‌గౌడ్, జివిలికపల్లి వెంకటేష్, వంగపల్లి మహేందర్, ఎండీ మంజూర్, బుగ్గ శ్రీకాంత్, జంపాల నాగచందర్, నిఖిలేష్, భూమండ్ల అశోక్, పన్నాల శ్రావణ్‌రెడ్డి, ఎల్లేష్, నరేష్, ఆంజనేయులు, చీరాల ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

మోత్కూరు: మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ , బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ఆత్మకూరు(ఎం), గుండాల మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, దోర్నం వెంకన్న, దునుక సోమేశ్వర్, సుబ్రహ్మణ్య శర్మ, తొర్ర ఉప్పలయ్య, గుండా మల్లేషం, దడిపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గనగాని నర్సింహ్మ, పసునూరి యాదయ్య, లాదినేని సోమేశ్వర్, బుంగ యాదయ్య, కాసగాని శ్రీను, పల్లెపంగ నర్సింహ, సాయిని కృష్ణ, మాదూరి రవీందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రటపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రాం చందర్, బత్తిని బాల రాజు, ఎక్కలదేవి శ్రీనివాస్, మైసోళ్ల ప్రవీణ్, బత్తిని రాఘవేందర్, గొలనుకొండ క్రాంతి క్రిష్, అజాం సర్కార్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణం



మహా రుద్రాభిషేకం పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గణపతి, బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఆదివారం నిత్యార్చన అనంతరం, రుద్రచండీ హోవనము పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎదుర్కోళ్ల కార్యక్రమం అనంతరం బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి అర్చక బృందం శైవగామోక్తముగా కల్యాణం జరిపించారు. మైల విజయ–నర్సిరెడ్డి దంపతులు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం–పుష్ప దంపతులు, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీ వూట్కూరి అంజిరెడ్డి, మండలఎండోమెంట్ అధికారి అంబటి నాగిరెడ్డి, ఎంపీటీసీలు గోగు పద్మాసత్తయ్య, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాజామాజీసర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, ఎండోమెంట్ ఉద్యోగి నన్నూరి మల్లారెడ్డి, మండలకాంగ్రెస్‌అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గ్రామశాఖఅధ్యక్షుడు కొండ శేఖర్, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, మందడి ఉదయ్‌రెడ్డి, కొండ బుచ్చిబాబు, గంపల రామచంద్రారెడ్డి, పూస బాల నర్సింహ, మందడి భూపాల్‌రెడ్డి, పున్న రమేష్, పిట్ట వెంకట్‌రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి, కొండ మల్లేశం, జినుకల శ్రీనివాస్, మందడి సంతోష్‌రెడ్డి, నారపాక లక్ష్మన్, ఆంజనేయులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



యాదగిరిగుట్ట : హమాలీ కార్మికుడితో మాట్లాడుతున్న సత్యకుమార్

యాదగిరిగుట్ట: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యాకుమార్ అన్నారు. ఆదివారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఆయన, కొండ కింద హమాలీ కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కురుమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, నియోకజకవర్గ కన్వీనర్ చిరిగే శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, భువనగిరి శ్యామ్ సుందర్, శివరాత్రి శ్రీశైలం, నల్ల వాసుదేవారెడ్డి, జంపాల శ్రీనివాస్, సూదగాని శివ, బుచ్చి బాబు, కొమ్మరాజుల శ్రీకాంత్, దొమ్మట ప్రభాకర్, వెంకటేష్ గౌడ్, పంతంగి శేఖర్, లెంకలపల్లి శ్రీను, కర్రె శ్యాం తదితరులున్నారు.

బండారు జయశ్రీకి సన్మానం



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జయశ్రీ

భువనగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పురష్కరించుకుని హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఆదివారం మహిళా కవితా ఉత్సవాన్ని నిర్వహించారు. కవియిత్రి విభాగంలో బండారు జయశ్రీని రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజినిప్రియ సన్మానించారు. కార్యక్రమంలో వల్లాల విజయలక్ష్మీ, మర్రి జయశ్రీ, రాపోలు అరుణ, శ్రీదేవి, లలిత పాల్గొన్నారు.

రామకృష్ణకు సాహిత్య పురస్కారం

భూదాన్‌పోచంపల్లి: భూదాన్‌పోచంపల్లికి చెందిన కవి గజ్జెల రామకృష్ణ రాసిన «దీపం ఉండగానే» అనే కవితా సంపుటికి ఫీచర సునీతారావు స్మారక సాహిత్య పురస్కారం–2023 లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి చేతుల మీదుగా గజ్జెల రామకృష్ణ మెమెంటో, ప్రశంసాపత్రంతో పాటు రూ.15వేల నగదు పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ పి. విజయేందర్‌రావు, పురస్కార కమిటీ చైర్మన్ కాంచనపల్లి గోవర్ధన్‌రాజు, కాళోజీ అవార్డు గ్రహీత అమ్మంగి వేణుగోపాల్, కథకులు, విమర్శకులు కేపీ అశోక్‌కుమార్, వేముగంటి మురళీకృష్ణ, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం

మోత్కూరు : పాడి రైతుల సంక్షేమమే ధ్యే యంగా నార్ముల్ డెయిరీ పని చేస్తుందని మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. ఆది వారం పాటిమట్ల పాల సంఘం సభ్యుడు బి. ఐలయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి భా ర్య మీనమ్మకు ఆదివా రం నార్ముల్ డెయిరీ యూనియన్ తరపున రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు బి.నర్సిరెడ్డి, రఘుపతిరెడ్డి, రాధాకిషన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, సూపర్‌వైజర్ జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని జాల గ్రామానికి చెందిన మొగిలి సత్తమ్మ ఇటీవల మృతి చెందింది. ఆదివారం జాల మైసమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, ఇస్తారి, వెంకటయ్య, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

మాధురి చంద్రకు సన్మానం

భువనగిరి : బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్రను ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి సన్మానించారు.

ప్రధాని నరేంద్ర మోదీకి పాలాభిషేకం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామనికిచెందిన శ్రీరఘునాథ మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నేత కార్మికులు భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప ఇండియన్ ఇన్‌స్టూట్ ఆఫ్ హైండ్లూమ్ టెక్నాలజి కాళాశాల (ఐఐహెచ్‌టీ) మంజూరు చేయడం పట్ల నేత కార్మికులు హర్షం వ్యక్తం చే కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు చేగురి మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని టేకులసోమారంలోని పంచాయతీ వద్ద భువనగిరికి చెందిన ఊదిత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సంధ్య డెంటల్ క్లినిక్ – రాయల్ డయాగ్నస్టిక్స్ వారి సంయుక్త ఆధ్వర్యం లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ రెడ్డి, చేగూరి రమణ, వాసు, శ్రీనివాస్, పాశం. అలివేలు జనార్ధన్, జయమ్మయాదయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఆలేరు : పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వేగేటు వద్ద ఎండీ గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎస్సై వెంకటశ్రీను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఎజాజ్, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సంగు భూపతి, సిద్ధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అంగిరేకుల సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐలయ్య, చిమ్మి సుధాకర్, బండ సిద్దులు, గోపాల్, జగన్, భిక్షపతి, నర్సయ్య, నరేష్, మల్లయ్య పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు స్వామి వారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం హోమం, దిష్టి కుంభం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కుడికాల భిక్షపతి, ఉపాధ్యక్షుడు చిక్క అశోక్, ఆడెపు భావనారుషి, ధనుంజయ్య, సహాయ కార్యదర్శి భోగ అయ్యన్న, కార్యదర్శి తంతరపల్లి యాదగిరి, భోగ శ్రీరాములు, పొట్టబత్తిని యాదగిరి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన బయ్యాని రాజు ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేషం, తుంగతుర్తి ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, కన్వీనర్ కాపు రవి, నాగార్జున్‌రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, వెంకన్న, సోమయ్య, సజ్జనం మనోహర్, మధుసూదన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలకేంద్రంలోని వాణిజ్య వ్యాపార సంస్థల యజమానుల సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివనాదుల రమేష్ గుప్తా, ఉపాధ్యక్షుడిగా పన్నీరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బెలిద శ్రీనివాస్ గుప్తా, కోశాధికారిగా చిలుముల రాం రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాస నర్సిరెడ్డి, గంజి నారాయణ, మొలుగు నర్సయ్య గుప్తా, ములుపోజు చంద్ర మౌళి, లింగ స్వామి, డాక్టర్ యాదగిరి, గణేష్, అమరెందర్ గుప్తా, ఎస్కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

చౌటుప్పల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో ఆదివారం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడక పారిజాత, అంగన్‌వాడీ టీచర్లు గుర్రం ఉమాదేవి, పద్మ, వెంకటేశం, రంగం అంబాలు, కేశవులు, లింగేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఐకాన్స్ ఆధ్వర్యంలో ఆదివారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సమ్యూల్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అలెన్స్ గంట, పర్ల్ గంట, అనీల్ కనపర్తి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, క్రిష్ణమూర్తి, సాయి యాదవ్, రామచంద్రయ్య, గణేశ్, భిక్షపతి, బాలయ్య, రమేశ్, మల్లేశ్, మధుకర్, జీవన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బొమ్మలరామారం: అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుతో కలసి ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన జహంగీర్, షాహిని కుటుంబానికి మంజూరైన షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేశం, శ్రీరాములునాయక్, రామిడి జంగారెడ్డి, కుమార్, భిక్షపతి, నర్సింహ, శ్రవణ్ ప్రసాద్‌రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

భువనగిరి టౌన్ : పట్టణంలోని అర్బన్ కాలనీలో ఆదివారం పాలిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. వాటర్ ప్లాంట్‌ను మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు పున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి



వరిపంటను పరిశీలిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : రైతులను ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మందోళ్లగూడెంలో ఎండిన వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రతినిధులు బట్టుపల్లి అనురాధ, బూ రుగు కృష్ణారెడ్డి, వెంకటేశం, చీరిక సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, పొట్ట శ్రీను, శ్రీశైలం, లక్ష్మారెడ్డి, బుచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలి

గుండాల : నవాబుపేట రిజర్వాయర్‌తో గోదావరి జలాలను గుండాల మండలానికి విడుదల చేసి ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తుర్కలశాపురంలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.హరిశ్చంద్ర, కొమురయ్య, యేసోబు, భిక్షం, పుల్లయ్య పాల్గొన్నారు.

పైపు లైన్ పనులకు శంకుస్థాపన

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో రూ.2.50 లక్షలతో చేపట్టిన పైపులైన్ నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితలక్ష్మీనర్సింహ రెడ్డి, కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు వెంకన్న, శిరీష, శ్రీనివాస్, మలిపెద్ది రజితరామ్ రెడ్డి, ఆనందమ్మ, వెంకట్ పాల్గొన్నారు.